
ఈవారం కథ

# కొక్కొరొకో




పెద్ద పండుగ రోజు చీకటి పడింతర్వాత మా అమ్మ కంగారుగా నా వద్దకొచ్చి చెప్పింది "కోడిపుంజు ఇంటికి రాలేదబ్బీ!" అని.

నేను ఉలిక్కిపడ్డాను.

ఆశ్చర్యంతో నొసలు ముడేశాను.


ఆదరాబాదరా పంచలోకెళ్లి అటకకేసి చూశాను. వరుసగా కూచుని వున్న నాలుగు బొమ్మె పిల్లలూ, ఇంకాస్త జాగా  కోసం సర్దుకొంటోన్న రెండు అరకోడి పెట్టలూ, వాటి పక్కనే బూడిద పూల కుంటి కోడిపుంజూ... అవతల ఖాళీగా వెక్కిరిస్తూ జానెడు తావూ.

చిలక్కొయ్యకేసీ, చిన్ని అరుగుకేసీ పారజూశాను. ఇంటి ముందరి వేపచెట్టు కొమ్మలకేసి నిశితంగా చూపుల్ని గుచ్చాను.

అప్పుడప్పుడూ ఆలస్యంగా వీథెంట కదలివచ్చే దాని రాకను గుర్తుదెచ్చుకొని పంచదిగి వీథి మలుపులోకి నడిచాను. నా వెదకులాట నాకు నిరాశనే మిగిల్చింది.

"ఇంగా యాడుంటది? ఎవురోకరు దాన్ని మడిసి కుండలోబెట్టి వుంటరు. రేపు సియ్యల పండగయి పాయనే – యిడ్వకుండా కట్టేసింటేనేం?" మా అమ్మ తన బాధను నా అజాగ్రత్తమీద రుద్దింది.

28.6.96 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక



—సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

రేపటి సియ్యాల పండుగ కోసమే దాన్ని ఇన్నిరోజులూ తాకకుండా వుంచింది. ఈ రోజిలా మాయమయ్యేందుకు అవకాశముందనే దూరాలోచన లేకపోవటం వల్ల ఇది జరిగింది.

"యాడన్నా ఎతుకులాడుపోబ్బీ!" చెప్పింది.

ఎక్కడని చూడను? ఎవరింటికని వెదికేందుకు వెళ్లను? ఇల్లిల్లూ తిరగటం నాకు అలవాటు లేదు. ఇందిర కూడా ఇక్కడ లేదు. పండక్కు వుట్టింటికెళ్లింది.

అమ్మకు తోడుగా నేనున్నాను.

నాకు తప్పేట్టులేదు. వెతక్కుంటే – రెండు కేజీల కోణ్ని పోగొట్టుకొని కూడా చీమకుట్టినంతయినా బాధలేని పసికిమాలినోడిగా జమకడుతుంది అమ్మ. "ఇట్టయితే యింగేం ముందరికొస్తది సంసారం?" అంటూ వాపోతుంది.

వీథిలోకి కదిలి మెల్లిగా దేవాలయం వద్దకెళ్లాను.

దేవాలయం పక్కనున్న కల్రోళ్లమీదా, అరుగులమీదా కూచుని యవ్వారం చేస్తున్నారు కొందరు. గుడి పంచలో ఇంకొందరున్నారు.

నేను వాళ్లతో కలశానన్న మాటేగాని వాళ్ల చర్చలేమిటో నా చెవుల్లోకి పూర్తిగా ఎక్కలేదు. హృదయాన్నంతా మబ్బులా కమ్మిన కోడిపుంజు అదృశ్యపు సంగతి నన్నే విషయాన్నీ ఆలోచించనీయట్లేదు.

అప్పుడప్పుడూ నా ప్రయత్నం లేకుండానే చెవిలో దూరిన మాటల తునకల్ని బట్టి వాళ్లు చెరువు మునక భూముల్ని గురించి మాట్లాడుకొంటున్నట్లుగా అర్థమైంది.

నాకక్కడ ఉండబుద్దిగాక వెనుదిరిగాను.

"పొద్దున్నే యాటను కోస్పాండం. సియ్యాలేమన్నా పంపియ్యాల్నా మామా?" గురెడ్డి ఎదురై అడిగాడు.

"ఆయన్నకెందుకు? – ఇంటినిండా కోల్లుంటే..." సుబ్బన్న అందుకొన్నాడు.

"కోల్లుంటేం? బో పాట్టేలిమామా! ఇంటికాడ మేపి బాగా కొవ్వుబట్టిన కుర్రపాట్టేలు" చెప్పాడు గురెడ్డి.

"కోడిపుంజు ఉన్నెదబ్బీ!" చెప్పాను. మా నాన్న హయాంనించీ మా యింట్లో కోళ్లు పుష్కలంగా వుంటున్నాయి కాబట్టి యీ సంజాయిషీ.

"పండక్కోసమే మంచి కోడిపుంజును మిగిలించుకొన్నా. పైటేల్దాకా కండ్లకు కనిపిస్తానే వున్నెది. తర్వాత కనిపించలే."

"పొయ్యిందీ? పండగ రొండ్రోజుల ముందునుంచి కట్టేసుకొంటేగాని దక్కదు... యాడన్నా ఎతుకులాడ గూడ్దూ!" చెప్పాడు గురెడ్డి.

"ఇంగా యాడుంటది! నువ్వు ఆశ వొదులుకోవాల్సిందే నన్నో! ఇప్పటికే ఎవురికెన్నా అమ్మింటరు. లేకుంటే తెల్లారే యాలకు గొంతు గోస్పరు" అన్నాడు సుబ్బన్న.

గుండెల మీద పేరుకొన్న ఆవేదనతో కూడిన నిరాశ మందాన్ని ఇంకాస్త పెంచాడు అతను.

వంపు తిరిగిన ఎర్రటి తోక యీకల కుచ్చుతో అందంగా వుండేది పుంజు.

ఆమె మాటల్లో నిజముంది. మా పుంజు యీ మధ్యనే పెట్టల్ని తొక్కడం మొదలెట్టింది. పెట్టల వెంట ఎవరింటిక యినా వెళ్ళుంటుందేమో! చీకటి పడేసరికి ఆగిపో యిందేమో!

మా యింటి దగ్గరగా పెట్ట కోళ్ళుండేవి బుడ్డయ్యగారికే. సంకోచి స్తూనే వాళ్ళింటి ముందు కెళ్ళాను.

వచ్చీరాని గొంతెత్తి తెల్లారు ఝామున్నే వీధంతా మేలుకొలుపుతూండేది. చిన్న వయస్సుకే బాగా ఎక్కొచ్చిన పుంజు. మా అన్న కుటుంబానికీ, మాకూ తినేంత అవుతుందనుకొన్నాను.

మిత్రులిద్దరూ కొంత సమాచారాన్ని అందించారు. ఇంటి ముంగిటికొస్తే చాలు – ఇంట్లో గింజలేసి గడప దాటగానే టక్కున గొంతు పట్టుకొని గంపకింద మూసే ఇద్దరు ముగ్గురు కోళ్ల దొంగల్ని గురించి చెప్పారు.

మా మేనల్లుడు శీనును పిల్చి వాళ్ల యిళ్ల వద్ద విచారించి రమ్మన్నాను. ఇలాంటి విషయాల్లో వాడు మంచి హుషారు.

నేను వాళ్లతో మాట్లాడుతూ వుండి పోయాను. ఇందరూ సంతోషంగా వుండవలసిన పండుగపూట, సియ్యాల కోసం కక్కుర్తిపడి తిట్లదినే కోళ్ల దొంగ నిక్కృష్టపు బతుకును గురించి ఎలుగెత్తి చాటాను. ఆ హీనపు తిండి కన్నా చేలమ్మటి తిరిగి గడ్డి తినటం మేలని సిద్ధాంతీకరించాను.

ఎదురుగా పేరెత్తి తిట్టినా తమను కాదని తుడుచుకుపోయే వ్యక్తులకు గూఢార్థాన్ని పట్టించుకొనే అవసరమెక్కడ?

ఇదంతా కంఠశోష అని నాకు తేలుసు.

కోణ్ణి దొంగిలించిన వాడు నా పక్కనే నిల్చుని వున్న పక్షంల కూడా నా మాటకు వంత పలికేవాడు. దొంగతనాన్ని దుయ్యబట్టేవాడు. నిజాయితీని పరిరక్షించేందుకు సిద్ధమయ్యే దండులో తాను ముందు వరుసలో వుంటున్నట్టుగా ప్రవర్తించేవాడు.

ఇదంతా నాకు తెలీక కాదు. నా ఆవేదనను సరైనదిగా గుర్తించి అన్యాయం పట్ల మిత్రులు ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తే అదో తృప్తి.

మేము మాటల్లో వుండగానే శీను వచ్చాడు. అనుమానితుల ఇళ్లలో గంపలకింద గాని, అటకల మీద గాని, గూళ్లల్లో గాని ఎక్కడా వుంజు లేదన్నాడు.

"ఊరు దాటించి వుంటారు" చెప్పాడు గురెడ్డి.

నాకున్న ఆ రవ్వంత ఆశా తుస్సున ఆరింది.

కాళ్లీడ్చుకొంటూ ఇంటికి నడుస్తోంటే అమ్మ ఎదురైంది.

"ఊరికే యీడుల్లో తిరక్కుంటే వాళ్లింట్లో యీళ్లింట్లో యిసారిస్తేం? కోళ్లమ్మడేమన్నా పొరబాట్న పొయ్యింటదేమో నూడూ" చెప్పింది.

ఆమె వెదకుతూ వస్తున్నట్లుంది.

ఆమె మాటల్లో నిజముంది. మా వుంజు యీ మధ్యనే పెట్టల్ని తొక్కటం మొదలెట్టింది. పెట్టల వెంట ఎవరింటికయినా వెళ్ళుంటుందేమో! చీకటి పడేసరికి అక్కడే ఆగిపోయిందేమో!

మా యింటి దగ్గరగా పెట్టకోళ్లుండేది బుడ్డయ్యగారికే. సంకోచిస్తూనే వాళ్లింటి ముందుకెళ్లాను.

"ఏం దొరా! – ఇట్టొచ్చినవ్?" అడిగాడు బుడ్డయ్యగారి శేషయ్య.

విషయం చెప్పాను.

"బంగారంగా నూసుకో" అంటూ కోళ్ల గంపలెత్తి చూపించాడు.

"మీరు మూసిపెట్టారని గాదు తాతా! పొరబాటున వచ్చింటుందేమో నని..." చెప్పాను. నాలో ఎక్కడో భుజాలు నొక్కుతున్నట్లుగా అనుభూతి.

"పెద్దకోల్లు... అదో... ఆ కొయ్యల మీద ఉడుగుతాంటయి. సూజ్జూరా!" అంటూ టార్చిలైటు వేసి చూపించాడు.

వాళ్లని నేను దొంగల్లా చూస్తున్నట్లుగా ఫీలవుతున్నారేమోనని నా అనుమానం.

నాకు సిగ్గుగా అన్పించింది. ఈ చిన్న విషయానికి వాళ్ల మనసుల్ని ఏ రవ్వంతయినా బాధపెట్టటం అసమంజసంగా తోచింది.

వెనక్కి తిరిగి దేవాలయం వద్దకెళ్లాను.

మరో యింటిని వెదికేందుకు నాకు మనస్కరించలేదు.

అంతలో పిచ్చన్న నా దగ్గరగా వచ్చాడు. "నాకేదెన్నా దోవ జూపియ్యరాదా సోమీ!" అన్నాడు.

"ఏంది మామా?" ప్రశ్నార్థకంగా అతనికేసి చూశాను.

"మొన్నాడు ఆర్డీవో వస్తాండడంట... నాకున్నె బెత్తెడు బూమీ సెరువులో మునకయిపాయె. లెక్కగట్టిస్తామన్నెరు. ఏండ్లు గడ్సిపాయె. యాడన్నా ఒకె కరా పట్టా జేపిచ్చుకొందామంటే పెద్దోల్ల సేతులడ్డమొచ్చె. కొనుక్కొందామను కొంటే సెరువు మునక లెక్కరాకపాయె. దాని లెక్క ఎట్టన్నాయె. దాని కోసరం తిరిగేటందుకు సేసిన అప్పులు గొంతుమీంద కూకుండె. ఏంజెయ్యాల సోమీ!" ఆవేదనతో ఆయన గొంతు వణికింది.

"ఆర్డీవోను గట్టిగా అడగండి మామా! మీ బాధలు చెప్పకోండి" చెప్పాను.

"మా మాటలెవురింటాడు దొరా! రెడ్డోరి కిట్నాడ్డే అన్నీ సూస్కుంటా నన్నెడు. ఆయన్నే నమ్ముకోనుండాము" చెప్పాడు. "నువ్వా రొవ్వంత సెప్పసోమీ – లెక్క బెన్నే వచ్చేట్టు సూడమని." దీనంగా అడిగాడు.

క్రిష్ణారెడ్డి నాకు దగ్గరి బంధువు కాబట్టే యీ విన్నపాలు.

'నరే'నన్నాను.

ఆయనతోబాటు నలుగురు రైతుల భూములు కొత్తగా కట్టిన చెరువులో మునిగిపోయాయి. నాలుగేండ్లు దాటినా నష్టపరిహారం సొమ్ము వీళ్లకు రాలేదు.

చిన్న రైతులు కాస్తా వ్యవసాయ కూలీలుగా మారారు.

వాళ్లను గురించి ఆలోచిస్తూ ఇంటికి నడుస్తోంటే అంబవరం వెంకట్రాముడు ఎదురయ్యాడు "నీ కోడివుంజు పొయ్యిందంటనే!" అంటూ.

"అవున్నా!" అంటూ పురాణం ఎత్తుకొన్నాను.

"ఇంతకు ముందు నాదీ ఒక కోడిపెట్ట పొయ్యింది. మూడ్రోజులు దాసిపెట్టినాక యీయమ్మ కనుక్కొన్నెది. మాదెంటే మాదెని పెద్ద కొట్లాటయిందనుకో."

"ఎవురింట్లో వున్నెది?" ఆసక్తిగా అడిగాను.

అటు ఇటు చూసి మెల్లిగా చెప్పాడు "ఎల్లయ్యగారి మూర్తెన్న యింట్లో."

"ఇచ్చిండా?"

"వాల్చిస్తరా! జుట్లు జుట్లు పట్టుకొని కొట్లాడి తెచ్చుకొన్నెం... నీకోణ్ని గూడా ఖాయంగా వాడే మూసింటడు." చెప్పాడు.

నాకొంత ఆధారం దొరికినట్లయింది. శరీరంలో ఏదో హుషారొచ్చింది. మా శీనును పిల్చుకొని వెళ్లాను.

శీను మూర్తెన్న యింటికేసి కదిలాడు.

వాడికి నేనన్ని విషయాలూ చెప్పి పంపాను. చాలా సున్నితంగా నిర్వహించ వలసిన పని యిది. ఒకవేళ పుంజు మూర్తెన్న యింట్లో కన్పించినా వెంకట్రాముని లాగా కొట్లాడి తెచ్చుకొనేంత సామర్థ్యం నాకు లేదు. మా అమ్మ, అక్కలు అందుకు సిద్ధంగా వున్నా కోడి కోసం బజారెక్కేంత మనోస్థైర్యం నాకు లేదు.

శీను తొందరగానే తిరిగి వచ్చాడు.

"గంపకింద ఎవురిదో కోడి వుంది. వాల్లు సూపించలే" చెప్పాడు.

"గట్టిగా అడగలేదా?"

"అడిగినా. 'అది మీ వుంజుగాదులే. మాది' అంటాండ్రు" చెప్పాడు.

'వాళ్లదయితే సూపించకుండా ఉండటమేమిటి? ఇందులో ఏదో తిరకాసుంది.'

"నేజ్జెప్పినానని చెప్పి, మాకు మళ్లీ ఇస్తామను" చెప్పి పంపాను.

కొద్దిసేపట్లో పుంజును చంకలో యిరికించుకొని శీను వచ్చాడు. "మస్టే" అన్నాడు చిన్నగా.

వెనకే మూర్తెన్న పెళ్లాము చ్చింది బిడ్డను చంకనేసుకొని – "మా వుంజును పట్టకొచ్చుకొంటారేమయ్యా?" అంటూ.

"వుంజును మేమేమీ తినలేదు పోవమ్మో! మీదయితే పంపిస్తా పో" చెప్పాను.

"ఇన్రోజులూ మాసోటికాడి తిండిపెట్టి సాక్కున్నెం. మా వుంజును పట్టుకొని మీరేంది సూసేది... తీసకరాబ్బీ!" అంటూ మా శీను కేసి కేకేసి వెనక్కి తిరిగింది ఆమె.

అప్పుడే యుద్ధానికి సిద్ధమైనట్లుంది. నా గుండెల్లో నాకు తెలీని ఏదో భయాన్ని రేపుతోంది.

వుంజును నిశితంగా పరిశీలించి చూశాను. ఎర్రటి యీకలు, బలమైన కాళ్లు, ఒకవైపుకు వొరిగిన వగడం లాంటి జట్టు. మాదిలాగే వుంది.

వూర్తిగా పోల్చుకోలేక పోయాను. తమది కానప్పుడు మూర్తెన్న భార్య అంత ఖచ్చితంగా మాట్లాట్టం నాకు కొరుకుడు పడకుండా వుంది. వీథుల్లో తిరిగే చాలా వుంజులు ఇలాగే వున్నట్లుగా కూడా అన్పించింది.

నాకు ఆశ్చర్యంగా వుంది – ఉన్న ఒక్క వుంజును గుర్తుపట్టలేక పోతున్నందుకు. వందల గొర్రెల్లో ప్రతి గొర్రెనూ గుర్తుపట్టే గొల్లలూ, గుడ్డల మూటల్లో చింపిరి గుడ్డను సయితం ఫలానా వారిదిగా పోల్చుకొనే చాకళ్లూ నాకంటే నయమనిపించింది.

"మన వుంజే" చెప్పింది అమ్మ.

ఆ మాటే ఖాయం చేయదల్చుకోలేదు నేను. "వుంజును వదలండి. అదే చెబుతుంది – మనదో? కాదో?" అన్నాను.

వుంజును కిందకు వదిలాడు శ్రీను. ఒక సారి వొళ్లంతా విదిల్చుకొని, తలపొంగబెట్టి అటు ఇటు చూసింది వుంజు. నెమ్మదిగా కదిలి అటక దగ్గర అడుగులేసింది.

మేమంతా జాగ్రత్తగా గమనిస్తున్నాము.

కుప్పించి ఎగిరి అటక మీద తన స్థానంలో సర్దుకున్నుంది.

నా అనుమానం తీరింది.

"మా వుంజును యుద్ధి పెట్టండయ్యో!" మూర్తెన్న పెళ్ళాం మళ్లీ వచ్చింది.

"అది మీదిగాదు మాదే". ధైర్యంగా చెప్పాను.

అంతటితో అక్కడి వాతావరణం మారిపోయింది. ఆ వుంజు మాదే నంటూ లబలబలాడింది ఆమె. దాన్ని ప్రతిరోజూ ఎట్లా సాకిందో వర్ణించి చెప్పింది. మూర్తెన్న తల్లి కూడా ఆమెకు తోడయింది. దాంతో వీధి వీధంతా గగ్గోలెత్తిపోయింది.

వుంజు మాదికాబట్టే అటకమీద తన స్థానాన్ని గుర్తు పట్టిందన్న వాదాన్ని నేను బలంగా పట్టుకొన్నానే గాని, ఆడాళ్ల నోళ్ళ ముందు దాన్ని సమర్థవంతంగా ప్రదర్శించలేక పోతున్నాను.

చేజిక్కిన పెన్నిధి జారిపోబోతోందనే ఆరాటం వాళ్లల్లో అధిక మైనట్లుంది. నోళ్లను ఇంకా పెంచారు.

ఇరుగు పొరుగులు పోగయ్యారు. నా వాదనను వాళ్ళు వింటున్నారు. మూర్తెన్నను తప్పుడు వాడిగా గుర్తిస్తున్నారు ఎదురు చెప్పేందుకు మాత్రం సాహసించలేక పోతున్నారు. వాళ్ళ నోళ్ళకు జడిసి.

నేను భయపడేదీ వాళ్ళ నోళ్ళకే–

నోళ్లకన్నా ఎక్కువున్న బీదరికానికే.

ఆడాళ్లను బరిలో దించి వెనుక చేతులు తిప్పుతున్న మూర్తెన్న మీద నాకు కోపంగా వుంది. ఈ ఆడాళ్లతో వేగడం కష్టమనిపించింది. ఒక దశలో వుంజును వదిలేద్దామనుకొన్నాను. ఇంత జరిగిన తర్వాత వదిలేస్తే నేను అమనమర్థునిగానో, నాది కాని వుంజు కోసం కక్కుర్తి పడి మూర్తెన్నను యిబ్బంది పెట్టిన నీచునిగానో జనాలు అర్థం చేసికొంటారని నా భయం.

నా ప్రాణానికి లేని తకరారు తెచ్చి పెట్టుకున్నట్లుంది.

వాళ్లను ఒప్పించుకొని మూర్తెన్న వద్ద కెళ్లాను.

వుంజు అటక మీద ఎక్కటమనే నా బలమైన పాయింటును మూర్తెన్న సులభంగా కొట్టిపారేశాడు. కళ్ళు కనపడక, బైటకు వచ్చే దారి తెలీక, కరెంటు వెలుతుర్లో అక్కడి కోళ్లను చూసి వుంజు అటకపైకి ఎక్కిందన్నాడు.

నేను ఆలోచించాను. ఇద్దరికీ నచ్చే విధంగా ఓ తీర్పు చెప్పాను. రేపు ఉదయమే వుంజును వదిలేస్తానన్నాను. అది సాయంత్రం ఎవరింటికి వస్తే వారిదిగా నిర్ణయిద్దామని చెప్పాను.

మూర్తెన్న చెప్పకున్నాడు గాని, వాళ్ళ ఆడాళ్ళు మాత్రం ఏవేవో రాగాలు దీస్తూనే ఇంటికెళ్ళారు.

అన్నం తిన్న తర్వాత పడుకొన్నానే గాని, నాకు సరిగ్గా నిద్ర పట్టలేదు. దేవాలయం పక్కనున్న కల్లోళ్ళలో నిర్విరామంగా రుబ్బుడు కార్యక్రమం సాగుతోంది. రేపటి నియ్యల వులుసులోకి వడల కోసం అలసంద పప్పు రుబ్బుకునేందుకు క్యూలో నిల్చున్న ఆడాళ్ల సంవాదాలు చల్లటి పొద్దున నిరంతరాయంగా విన్పిస్తున్నాయి.

ఇక రాత్రంతా కల్లోళ్ళు నిద్రపోవు. తమదికాని వుంజుకోసం వాళ్ళు ఆరాటపడిన తీరు నన్నింకా ఆశ్చర్య పరుస్తూనే వుంది.

చెప్పిన మాట ప్రకారం ఉదయమే వుంజును వదిలాను.

ఇంట్లో ఖర్చు కోసం రెండు కేజీల పొట్టేలి మాంసం తెప్పాను.

అంబలి పోసుకునే దినాలు రెగాయి.

కోళ్ళను కాల్చే కమురు వాసన వీధుల్లోకి గమ్మున కొడుతోంది. పొట్టేలు, మేకపోతుల్ని కోసిన నీసువాసన రెండు మూడు కొట్టాల్లోంచి వీచి వస్తోంది.

నేను కళ్ళం దగ్గర కెళ్ళి తిరిగి వస్తోంటే మూర్తెన్న పెండ్లాం మరొకామెతో అంటోంది. "వాళ్లి వుంజును ఎవరో కోసుక తింటే. అగ్గవగా దొరికినాయని మామీద పడ్డారమ్మో! మా వుంజును తీసుకుపోవాలని సూస్తాండ్రు. ఎవరో అన్నెట్టు 'సన్నటోల్లను సూస్తే తన్న బుద్ధయిద్దంట. కలికాలమమ్మో!"

నాకు వినిపించాలనే కావాలని గట్టిగా అంటోంది. నను ఎప్పుడు చర్యను నోటి గడుసు దనంతో మాయం చేయాలని చూసారు ... వాళ్ళ


## కోడలు పిల్లా - కొత్త సలహా



మురికి మటుమాయం చేతులు మండవు ఎక్కువ ఖర్చు లేదు
బావి నీటితోకూడా ఉపయోగించవచ్చును.




త్రిపుల్ ఎక్స్ XXX
సూపర్ పవర్ డిటర్జంట్ కేక్

డిస్ట్రిబ్యూటర్స్
భారతి సోప్ వర్క్స్,

సలహా పంపిన ఈ వారం కోడలు పిల్ల
ఇమ్మనేని అహల్య, ఏటూరు.

TARA • 1927

నోళ్ళలో తలదూర్చడం ఎంత కష్టమో నాకు అర్థమయ్యేట్లు ప్రవర్తిస్తోంది.

ఇంట్లో కెల్తోంటే మూర్తెన్న తల్లి ఎవరితోనే నా చెవులబడేట్టు ఇదే సవాలు.

నన్ను అన్ని వైపుల్నించి చుట్టు ముదుతున్నారు.

పదకొండు గంటలకంతా వూరు మొత్తం మసాలా వాసనతో తలమునకలైంది. ఆత్రుత పట్టలేని కొందరు కాల్చిన గుండె కాయలు కమురు వాసన కూడా దానితో మధురంగా కలిసింది.

మా వుంజు అవ్వడవ్వడూ వీధిలో కన్పిస్తూనే వుంది. దాన్నోకంట గమనిస్తూనే వున్నాను.

అలసంద వడలు, సియ్యాల వులుసుతో మధ్యాహ్నం తిండి చాలా రుచికరంగా ముగిసింది.

బైటకొచ్చి మంచం మీద కూచుని తమలపాకు యీనెలు తీసి సున్నం రాస్తూ అలవాటు కొద్దీ పంచలోంచీ రెండు వీధుల్ని కలియచూశాను. ఎదుటి గొడ్ల కొట్టాల్లోకి పారజూశాను. గుండెల్లో కొద్దిపాటి ఆదుర్దా మొదలైంది.

వక్కాకు నోట బెట్టుకుని టవల విదిలిస్తూ లేచాను. నొసలు ముడేస్తూ వీధిలోకి నడిచి రెండు సందుల్లోకి తొంగి చూసి చివరగా చింత చెట్టు కింది బిదువులోకి చూపులెత్తాను.

ఎక్కడా వుంజు కన్పించలేదు.

ఈ సంఘటన జరుగుతుందని నాకు మొదట్నించీ అనుమానంగానే ఉంది. ఎంత కనిపెట్టుకొన్నా ఉపయోగం లేకుండా పోయింది.

వాడా వుంజును ఎక్కడో దాచి వుంటాడు.

రాత్రిగ్గానీ ఇంటికి వచ్చి గంప కింద వేయదు.

మళ్ళీ ఘర్షణ పెట్టుకొనేంత ఓపిగ్గానీ, ధైర్యం కానీ నాకు లేవు. పండుగ వూట అందరూ ఆనందంగా గడిపే సమయంలో కేవలం కోడి వుంజు కోసం జుట్లు జుట్లు పట్టుకొనేంత స్థితికి దిగజారదల్చుకోలేదు. సాయంత్రం యువకులంతా దేవాలయం ముందు చెక్క భజన చేశారు.

నాలుగున్నరకు మొదలెట్టి చీకటి పడే సరికి 'పారువేట' కార్యక్రమాన్ని వూరి బైట ముగించుకొని దేవుడు




గుడి చేరుకున్నాడు.

ఆశకొద్దీ వుంజుకోసం చీకటి పడే దాకా ఎదురు చూశాను గాని ఫలితం చిక్కలేదు.

వాణ్ణి నేనడగలేదు. మధ్యాహ్నమే ఎందుకు మూశావని?

వాడూ నేనడగ లేదు. మధ్యాహ్నమే ఎందుకు మూశావని?

వాడూ నాతో చర్చించలేదు – తన మొక్కవోని నిజాయితీని గురించి

రాత్రి దేవుని మొరవణి పగిలే టెంకాయల మధ్య, ప్రతిధ్వనించే దండకాల సందట్లో – రెండు గంటలగ్గానీ ముగియలేదు.

వుంజును పోగొట్టుకొన్నాననే బాధను మా అమ్మ ఓ వైపు కెలుకుతూనేవున్నా, దాన్ని మరిచేందుకే ప్రయత్నించాను.

మర్నాడు ఉదయం మూర్తెన్న వుంజును చంక నేసుకుని, వీధెంట వెల్తోంటే 'వర్సాపురం తీసికెళ్ళి అమ్ముకోవటానికేమో!' అనుకొన్నాను.

తర్వాత తెలిసింది అది మా క్రిష్టారెడ్డి యింటికని. చెరువు మునకలో భూమివి పోగొట్టుకున్న వాళ్ళల్లో వీడూ ఒకడు కాబట్టి, యీ రోజు ఆర్డీవో బృందం ఇక్కడికి వస్తోంది కాబట్టి, వాళ్ళ తిండి కోసం మనిషికో వుంజను క్రిష్టారెడ్డి ఇంట్లో ఇచ్చివస్తున్నాడు.

భూముల రేటు ఎక్కు వేయించేందుకు ఆర్డీవోను ప్రసన్నం చేసుకోవాలని చెప్పాడుట క్రిష్టారెడ్డి.

వాళ్ళతో నోటి యుద్ధం చేయలేక నేను వదిలేసికొన్న గంపంత కోణ్ణి మూర్తెన్న తన పెట్టుబడిగా వినియోగిస్తున్నాడు.

కోణ్ణి పోగొట్టుకొన్నాననే విచారవు ఆలోచనల్నుంచి బైట పడేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా వాడి పరంగా కూడా తర్కించ సాగాను.

'తప్పనిసరి ఖర్చుగాబట్టీ, తన వద్ద కోడి లేక, కొనేందుకు లెక్క లేక, దొరికిన అవకాశాన్ని వినియోగించుకొన్నాడేమో!' అనిపించింది. తనకున్న ఏకైక జీవనాన్ని పోగొట్టుకొని, కొత్త జీవనానికి పునాదులు వేసికొనేందుకు పడే తాపత్రయంగానే అనిపించింది నిన్నటి యివాల్టి వాడి ఆత్రుత అంతా.

కేవలం కోణ్ణి పోగొట్టుకొన్నందుకే నేనింత మానసిక క్షోభ అనుభవిస్తున్నానంటే, యిక వాడి ఆవేదన మోతాదును నేనూహించలేక పోతున్నాను.

ఇంతగా ఆలోచించినా వాణ్ణి సమర్థించలేక పోతున్నాను.

మధ్యాహ్నానికి ఆర్డీవో బృందం వచ్చింది. పొలాలన్నీ తిరిగిన తర్వాత విందు భోజనం ఆరగించి వెళ్ళింది.

చెరువు మునక భూముల్ని గురించి క్రిష్టారెడ్డితో గట్టిగా చెబుదామనుకొన్నాను గాని, నేనెందుకో చెప్పలేక పోయాను. బహుశా మూర్తెన్న కూడా ఆ బాధితుల్లో ఒకడుగా వుండడం నా హృదయంలో ఏమూలో నాకు తెలీకుండానే ప్రేరేపించి వుండొచ్చు.

ఆర్డీవో సమక్షంలో జరిగిన సంగతులేవి నాకు తెలీవు.

దేవుని వూరేగింపు ప్రారంభమైన తర్వాత రాత్రి క్రిష్టారెడ్డి మా ఇంటికొచ్చాడు "ఏమోయ్" అంటూ.

రాబోయే ఎలక్షన్ల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

అప్పుడు గుర్తొచ్చింది నాకు ఆర్డీవో రాక గురించి

"పన్జరుగుతుందా?" అడిగాను.

నవ్వాడు అతను. "అదే పనిగా పిలిపించిందెందుకు? అన్ని కోళ్ళను తిని కూడా పన్జేయకుండా చాలిస్తారా! అంతే కాకుండా మినిష్టర్ కూడా 'ఓ మాట చెప్పాడు గదా!"

బీద రైతుల పోరంబోకంతా సబ్ డివిజన్ చేసి నెల రోజు లోపల పట్టాలిస్తానన్నాడు" చెప్పాడు క్రిష్టారెడ్డి.

నేను అయోమయంలో పడ్డాను.

చెరువు మునక భూముల నష్టపరిహారాన్ని గురించే ఆర్డీవో వచ్చాడనుకొన్నాను.

కొత్త విషయం చెబుతున్నాడు.

"నిన్నూ పదెకరాలు పట్టా బెట్టుకోమంటే' వున్న భూమి వేసుకొంటే చాలంటివి. తెలుగు గంగ కాలవ స్తోంది. మళ్ళీ మళ్ళీ యీ ఛాన్సు దొరుకుద్దా!" చెప్పకు పోతున్నాడు.

"ఎన్నెకరాలు పట్టా జేయిస్తున్నావ్?" అడిగాను.

"యాభై ఎకరాల్దాక" చెప్పదు.

"మరి... చెరువు మునక భూములకు నష్టపరిహారాన్ని గురించి ఆర్డీవోతో ఏం మాట్లాడలేదా?" ఆత్రుత అణుచుకోలేక పోయాను.

చిద్విలాసంగా నవ్వాడు అతను "అన్నీ ఒక్కసారే అడిగితే ఏం బావుంటదోయ్! దానికేం తొందర రాలేదులే. నిదానంగా అవుద్ది" చెప్పాడు.

"భూమి పట్టాలకే తొందరంటవా?"

"అవును మరి ఆలస్యం చేస్తే నాకన్నా పెద్ద చేతులున్నోడు వచ్చి గద్దలా తన్నుకు పోతాడు" అంటూ లేచాడు.

నాకు బాధేసింది.

ఎన్నో అబద్ధాలాడి కోణ్ణి దొంగతనం చేసిన మూర్తెన్న కృషి ఫలం మరొకరి అనుభవం లోకి జారుతున్నందుకు గుండెల్లో చురుగ్గా ఆవేదన కలిగింది. ◆